## కుప్టిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో తీరనున్న లో-వోల్టేజీ సమస్యలు






గురువారం 2 ఏప్రిల్ 2026 పేజీలు : 16

# దెబ్బతిన్న పంటలు

అకాల వర్షంతో మంచిర్యాల జిల్లాలో 2252 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

కన్నీటిపర్యంతమైన మొక్కజొన్న, వరి, మామిడి రైతులు

ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం

మంచిర్యాల

మంచిర్యాల జిల్లాలో అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఈదురుగాలులకు కూడిన వానతో మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లింది. గాలిదుమారంతో మామిడి పూత, పిందెలు, కాయలు నేలరాలాయి. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు చేతికి అందే సమయంలో అకాల వర్షం తమను నిండా ముంచిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. మరోవైపు పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని ఆయా మండలాల్లో రెండు రోజులుగా సర్వే చేసి నష్టం వివరాలను సేకరించారు. మంచిర్యాల జిల్లాలో 2252.30 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు.



## ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మన్ ఎన్నికకు పగడ్బందీ ఏర్పాట్లు



గత రెండుసార్లు వాయిదా పడ్డ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ఈనెల 4 న శనివారం జరగనున్నం దున ఏర్పాట్లను స్వయంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబం ధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.

## దొంగగా మారిన పనిమనిషి



డబ్బుపై వ్యామోహంతో కూ తురితో కలిసి దొంగతనం చే సిన మహిళ

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

100% రికవరీ పది తులాల బంగారం, పది తులాల వెండి రికవరీ

సిసిటీవీ కెమెరాల ప్రాధాన్యత పై వివరణ

వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



# దొంగగా మారిన పనిమనిషి






డబ్బుపై వ్యామోహంతో కూ తురితో కలిసి దొంగతనం చే సిన మహిళ

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

100% రికవరీ పది తులాల బంగారం, పది తులాల వెండి రికవరీ

సిసిటీవీ కెమెరాల ప్రాధాన్యత పై వివరణ

వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 1 ( ప్రజాజ్యోతి)** ఇచ్చోడ మండలం అడేగామ గ్రామానికి చెందిన ఎ1) దేవల లక్ష్మి (35) ఎ/శీ నాని, ఎ2) బాల నేరస్తురాలు, (ఎ1 నింది తురాలి కూతురు)లను అరె స్టు చేసి రిమాండ్ కు తర లిం చినట్లు జిల్లా ఎస్పి అఖిల్ మ హాజన్ వెల్లడించారు.ఇచ్చోడ మండల కేంద్రంలో జరిగిన దొం గతనం కేసు వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక పోలీసు హె డ్ క్వార్టర్స్ లో ఏ ర్పాటు చేసి న సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇ చ్చోడ టీచర్స్ కాలనీలో నివసి స్తున్న ఉపాధ్యాయుడు పవర్ ప్రేమ్ సింగ్ ఇంట్లో జరిగిన దొం గ తనం కే సును చేదించినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. బా ధితుడు గత నెల 16న శుభ కార్యానికి వెళ్లి తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండిని ఇంట్లోనే భద్రపరిచారు. ఈ పరిస్థితిని గమనించిన పని మనిషి లక్ష్మి, తన కూతురితో కలిసి ముందుగానే కుట్ర ప న్ని, ఇంటి వెనుక గది తలుపు ను గడియ పెట్టకుండా ఉం చింది. ఇంటి యజమానులు లేని సమయాన్ని అదునుగా చేసుకుని 18 వ తేదీన పది తులాల బంగారం, పది తు లాల వెండిని అపహరించార ని, బాధితులకు వెంటనే అను మానం రాకపోవడంతో ఘట న ఆలస్యంగా బయటపడింది అని తెలిపారు. ఈనెల 26న మరో శుభకార్యానికి వెళ్లే సం దర్భంలో నగలు కనిపించక పోవడంతో, బాధితులు 27న ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేశారు అని తెలిపా రు. ఫిర్యాదు అనంతరం పోలీ సులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, నింది తులను గుర్తించడం జరిగింద ని తెలిపారు. తల్లి అత్యాశతో కూతురితో కలిసి దొంగతనా నికి పాల్పడిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును విక్ర యించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఈరోజు ఇచ్చోడ పట్టణంలో వారిని అదుపులో కి తీసుకుని అరెస్టు చేసి రి మాండ్‌కు తరలించడం జరి గిందని తెలిపారు. వారి వద్ద నుంచి దొంగలించిన మొత్తం సొత్తును అనగా పది తులాల బంగారం, పది తులాల వెండి మొత్తం సొత్తును తిరిగి స్వా ధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంటి నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, అత్యాశ తో ఈ దొంగతనానికి పాల్పడి నట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సిసిటివి కె మెరాల ఏర్పాటు ఉద్యమం లా కొనసాగాలని, ప్రతి ఒక్క రు సి.సి.టీ.వీ కెమెరాలను స్వ చ్ఛందంగా ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. నేరాలు జ రగకుండా జరిగిన నేరాలు ఛే దించడంలో సీసీటీవీ కెమె రా ల పాత్ర కీలకంగా వ్యవహరి స్తుందని తెలిపారు. సిసిటివి కెమెరాలు ఉండడం వల్ల నే రాలు జరిగే ఆస్కారం తక్కు వగా ఉంటుందని అన్నారు. ఈ కేసును వేగంగా చే ధించిన ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు, ఎస్ఐ రమేష్, సిబ్బంది రుక్మారెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యే కంగా అభినందించారు.

## దెబ్బతిన్న పంటలు

మంచిర్యాల

మంచిర్యాల జిల్లాలో అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఈదురుగాలులకు కూడిన వానతో మొక్కజొన్న, వరి పంటలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లింది. గాలిదుమారంతో మామిడి పూత, పిందెలు, కాయలు నేలరాలాయి. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు చేతికి అందే సమయంలో అకాల వర్షం తమను నిండా ముంచిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. మరోవైపు పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని ఆయా మండలాల్లో రెండు రోజులుగా సర్వే చేసి నష్టం వివరాలను సేకరించారు. మంచిర్యాల జిల్లాలో 2252.30 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు.

**మామిడి, మొక్కజొన్నపై తీవ్ర ప్రభావం..**

ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలపై దండయాత్ర చేస్తున్నాయి. ఈదురుగాలుల బీభత్సం మామిడి, మొక్కజొన్న, వరి పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. బలమైన గాలులు వీయడంతో మంచిర్యాల జిల్లాలో పలు మండలాల్లో మొక్క జొన్న పంట నేలవాలిపోయింది. చేతికొచ్చిన పంట చేతికి అందకుండా పోవడంతో రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. మంచిర్యాల జిల్లాలోని 6 మండలాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలకు తీరని నష్టం వాటిల్లింది. పొట్టదశకు చేరుకున్న వరిపంట పైర్లు నేలకొరిగి అన్నదాతలను నిండాముంచాయి.

ఈదురుగాలుల బీభత్సంతో జిల్లాలో ఎక్కువగా మామిడి సాగు చేసే చెన్నూర్, భీమారం, నెన్నెల, చిత్తాపూర్, తాండూర్, బెల్లంపల్లి, తదితర ప్రాంతాల్లో గత నెలలో ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షంతో కొంత నష్టం జరుగగా, రెండు రోజుల క్రితం తీవ్రమై ఈదురుగాలులతో కూడిన వర్షంతో మామిడి పూత, పిందెలు, కాయలు మొత్తం నేలరాలి రైతులను నట్టేటా ముంచాయి. మంచిర్యాల జిల్లాలో 2252.30 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. వరి సాగు మొత్తం 4 మండలాలు, 21 గ్రామాల్లో 453 ఎకరాల్లో 318మంది రైతులు తమ పంటలు కోల్పోవాల్సి వచ్చింది. మొక్కజొన్న 6 మండలాల్లో 59 గ్రామాలు, 1799.3 ఎకరాల్లో 1186మంది రైతులు తమ పంటలు నష్టపోయారని అధికారులు అంచనా వేశారు.

**1800 ఎకరాల్లో దెబ్బతిన్న మక్క..**

లక్షెట్టిపేట మండలంలో 182.1 ఎకరాల్లో మక్క పంట దెబ్బతినగా 72మంది రైతులు నష్టపోయారు. హాజీపూర్ మండలంలో 287 ఎకరాల్లో దెబ్బతినగా 261మంది రైతులు నష్టపోయారు. దండేపల్లి మండలంలో 905 ఎకరాల్లో దెబ్బతినగా 639 మంది రైతులు నష్టపోయారు. జన్నారం మండలంలో 419 ఎకరాల్లో దెబ్బతినగా 208 మంది రైతులు నష్టపోయారు. తాండూర్ మండలంలో 5 ఎకరాల్లో పంట దెబ్బతినగా ముగ్గురు, బెల్లంపల్లి మండలంలో 1.2 ఎకరాల్లో దెబ్బతినగా ముగ్గురు రైతులు నష్టపోయారు.

**453 ఎకరాల్లో దెబ్బతిన్న వరి..**

లక్షెట్టిపేట మండలంలో 117 మంది రైతులకు చెందిన 113 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నది. హాజీపూర్ మండలంలో 255 ఎకరాల్లో దెబ్బతినగా 170 మంది రైతులు నష్టపోయారు. దండేపల్లి మండలంలో 80 ఎకరాల్లో దెబ్బతినగా 28 మంది రైతులు నష్టపోయారు.

## నూతన పింఛన్ ల మంజూరు కు ఎమ్మెల్యే హామీ



**ఇచ్చోడ, ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** అసెంబ్లీ సమావేశాలు ముగిం చుకొని తిరిగి నియోజక వర్గా నికి వచ్చిన బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ ని బుధవారం ఇ చ్చోడ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశా రు. తమ కాలోనిలోని మాల వితంతు, ఒంటరి మహిళల 8 మంది పెంచన్ కొరకు వినతి పత్రం తో పాటు పించన్ లకు సంబంధించిన పత్రాలు అంద జేశారు. దీనికి ఎమ్మెల్యే పూర్తి భరోసాతో పెంచన్ వచ్చేలే చే సే బాధ్యత నాది అని సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఏనుగు కృష్ణ రెడ్డి నావేగం సర్పంచ్ పొందు మాల సంగం మాజీ అధ్యక్షులు రాజేశ్వర్, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు మైల మహేష్ తదితరులు పాల్గొ న్నారు.

## కుప్టిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో తీరనున్న లో-వోల్టేజీ సమస్యలు



**నేరడిగొండ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి)** నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకుంటూ, రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలంలోని కుప్టి, కుమారి, గాజిలి, గాంధారి, తర్నం, వాగ్దారి గ్రామాల్లో సాగునీటి లభ్యత అధికంగా ఉండటంతో, విద్యుత్ డిమాండ్ దృష్ట్యా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు.ఎమ్మెల్యే నిరంతర కృషితో ప్రభుత్వం నుంచి 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ మంజూ రైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న ఈ కల సాకారమైందని, దీనివల్ల లో-వోల్టేజీ సమస్యలు తొలగి సక్రమంగా విద్యుత్ అందుతుందని స్పష్టం చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల కుప్టి, కుమారి, తర్నం గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీసీసీ ఉద్యోగి సస్పెన్షన్

ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)**గిరిజన సహకార సంస్థ (జీసీ సీ) ఉట్నూర్ డివిజన్ పరిధి లోని ఆదిలాబాద్ సొసైటీ కా ర్యాలయంలో సీనియర్ అసి స్టెంట్ గా పనిచేస్తున్న రాథోడ్ గణేష్ ను సస్పెండ్ చేస్తూ ఐటి డిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మట్ తెలిపారు. తాంసి మండల కేంద్రంలోని జీ సీసీ డిఆర్ డిపో ఇన్చార్జిగా ఉ న్న రాథోడ్ గణేష్ పై పలు ఆ రో పణలు రావడంతో పాటు ఇటీవల పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేయగా 6.63 క్వింటాళ్ల బియ్యం పక్క దారి పట్టినట్లు గుర్తించారు. ఈ మేరకు గణేష్ పై పౌర సర ఫరాల చట్టం ప్రకారం, డిపో ను సీజ్ చేసి, 6ఏ కేసు నమో దు చేశారు.వీటిని తీవ్రంగా పరిగణించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ జీసీసీ సీనియర్ అసిస్టెంట్ రా థోడ్ గణేష్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు.

# చైత్రపూర్ణిమ, హనుమద్విజయోత్సవం

**నేడు హనుమద్విజయోత్సవం ( హనుమజ్జయంతి ) సందర్భంగా ప్రత్యేకం**

**తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్య పురుషులు శ్రీ ఉ.వే శ్రీ మాన్ వీరవల్లి కుమార**

**శ్రీ నివాస రాఘవాచార్యుల శిష్యులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 1 ,(ప్రజాజ్యోతి ).** ఉత్తరాది వారికి చైత్ర పూర్ణిమ హనుమజ్జయంతి" దీనినే మనవారు హనుమద్విజ యోత్సవం అంటారు ఒరియా ప్రజలు మేష సంక్రాంతినాడు హనుమజ్జయంతి జరిగినట్లు భావిస్తారు. తమిళనాట మార్గశిర అమావాస్య నాడు హనుమజ్జయంతిని నిర్వహిస్తారు. మార్గశిరంలోనే శుద్ధ త్రయోదశి తిథిని కన్నడ ప్రజలు జరుపుకుంటారు. ఆనాడే తెలుగునాట హనుమద్వ్రతం చేసుకునే ఆచారం ఉంది. జ్యేష్ఠమాసంలో సువర్చలా హనుమంతుల కల్యాణం నిర్వహిస్తారు. హనుమంతుని భక్తులకు ఎన్నడూ అపజయం లేదు. ఓటమి లేదు. లక్ష్యసాధనలో తనకంటూ ఒక నిర్దుష్ట మార్గాన్ని ఆచరణాత్మకంగా ప్రకటించిన కార్యసాధకుడు. అమేయ బలపరాక్రమ సంపన్నుడైనా అంతా రామనామ మహిమ అనే ఒక్కమాటతో అచంచలమైన స్వామిభక్తిని ప్రకటించే దాసానుదాసుడు. ఇన్ని సుగుణాల కలబోత కనుకనే ఆంజనేయుడు అందరి దైవం.చైత్రపౌర్ణమికి భక్తులు హనుమద్దీక్షా స్వీకారం చేస్తారు. హనుమద్దీక్షా పరులకు శారీరక మానసిక రుగ్మతలు, భూత ప్రేత పిశాచ బాధలు తొలగి సుఖ శాంతులు కలుగుతాయి అని ప్రగాఢ విశ్వాసం. దీక్షా నియమాలను పాటించగలిగే వారందరూ ఈ దీక్షాస్వీకారానికి అర్హులే.

**ఆలోక్య వేదశాస్త్రాణి సర్వాణ్యపి మహర్షిభిః**
**ఇదమేకం సు నిర్ణీతం దైవం హనుమత్ పరం**

హనుమంతుని కంటే గొప్పదైవం లేదని మహర్షులందరూ నిర్ణయించారంటుంది వానరగీత. కలియుగంలో హనుమను ఒక్కడిని సేవిస్తే సకల దేవతలనూ ఉపాసించినట్లే అని ఈశ్వరుడే స్వయంగా చెప్పాడు. హనుమజ్జయంతినాడు ఆంజనేయుని పూజిస్తే సకల శు భాలు లభిస్తాయి.తెలుగువారి దేవుడని మనం ఘనంగా చెప్పుకోదగినవాడు. శ్రీ హనుమంతుడు. అంజనాదేవి, కేసరి దంపతులకు చిరకాలం సంతానం కలగలేదు. భర్త అనుమతి తీసుకుని అంజన వేంకటాద్రికి వెళ్లి శివుని కోసం తపస్సు చేసింది. వాయువు ఆమెకు రోజూ ఒక ఫలం ఆహారంగా అందించేవాడు. ఆ ఫలం మాత్రమే తింటూ ఆమె వేయి సంవత్సరాలు తపస్సు చేసినట్లుగా పరాశర సంహిత చెబుతోంది. అంజన తపస్సు చేయడం వల్ల ఏడుకొండలలో ఒక కొండకు అంజనాద్రి అని పేరువచ్చినట్లు బ్రహ్మాండపురాణంలో ఉందని పెద్దలు చెప్పుతుంటారు.

**ప్రసిద్ధం యాతు శైలోయం అంజనేనామతస్తప**
**అంజనాచల ఇత్యేవ నాత్రకార్యావిచారణా.**

పూర్వం ఒక పండుగ రోజున పార్వతీ పరమేశ్వరులు వేంకటాద్రికి వచ్చారు. అక్కడి వాతావరణానికి పులకించిన పార్వతి భర్తతో మనమిద్దరం వానర రూపాలలో క్రీడిద్దాం అని కోరింది. శివుడు సరేనన్నాడు. పార్వతి గర్భం ధరించింది. శివ పురాణంలో ని కుమార ఖండంలో చెప్పినట్లు శివతేజస్సు పార్వతి గర్భం నుంచి సంతాన రూపంలో బయటకు వస్తే అది దేవతలను, దానవులను కూడా సమానులను పీడిస్తుంది. అందుకే పార్వతి తన గర్భంలో ఉన్న రుద్రవీర్యాన్ని భరించమని అగ్నికిచ్చింది. అగ్నికూడా భరించలేక వాయువుకిచ్చాడు. వాయువు ఆ రుద్రవీర్యాన్ని చాలాకాలం భరించి భద్రపరిచాడు.ఆ తర్వాత సంతానం కోసం వేంకటాద్రిపై తపస్సు చేస్తున్న అంజనాదేవి చేతిలో ఒకనాడు ఫలం రూపంలో ఆ రుద్రవీర్యాన్ని ఉంచాడు. అంజన గర్భం ధరించింది. భర్తకు దూరంగా తపస్సులో ఉన్న తనకు గర్భం ఎలా వచ్చిందా అని ఆమె చింతిస్తూ ఉండగా శివుని వాణి. వినవచ్చింది.

**మాభూతే వ్రతభంగోయం విషాద వరాననే**
**దేవ ప్రసాదాత్తే గర్భే మహావ్యక్తిర్భవిష్యతి**

అంజనా! నీవు ఉత్తమురాలివి. నీకు శీలభంగం కాలేదు. ఈశ్వరానుగ్రహం వల్ల నీ గర్భం నుంచి ఒక మహానుభావుడు పుడతాడు. నీ పేరు మీదుగా ఆంజనేయుడని పేరు పొందుతాడు. నీ భర్తకు కూడా ఈ విషయం చెబుతాను. అతడు నిన్ను ఆదరిస్తాడు అన్న ఆకాశవాణి పలుకులకు అంజనాదేవి సంతోషించింది. ఈ విషయం శివుడి ద్వారా తెలుసుకున్న అంజన భర్త కేసరి కూడా బ్రహ్మానందం పొందాడు.వైశాఖే మాసి కృష్ణాయాం దశమీ మంద సంయుతా పూర్వప్రోక్త పదాయుక్తా తథా వైధృతి సంయుతా తస్యాం మధ్యాహ్న వేళాయాం జనాయామాస వై సుతం పూర్వాభాద్రా కుంభరాశే మధ్యాహ్నే కర్కటాంశకే ఈ విదంగా ఆంజనేయుని జననకాలం గురించి పరాశర సంహిత ప్రకారం ఆనాడు వైశాఖ మాస కృష్ణ దశమి శనివారం, మధ్యాహ్న వేళ కర్కాటక లగ్నం. పూర్వాభాద్ర నక్షత్రంలో వైధృతి యోగంలో అంజనాదేవి ఆంజనేయునికి జన్మనిచ్చింది. ఆయన జననం పొందిన స్థలమే ఏడుకొండలలో ఒకటైన ఈనాటి అంజనాద్రి అని చెప్పవచ్చు.

## గ్రామ,మండలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**ప్రత్యేక అధికారి జీవరత్నం వెల్లడి**





**ఖానాపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండల కేంద్రం తో పాటు ప్రతి గ్రామ పంచాయతీలలో గురువారం గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు ఈ మేరకు ఖానాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రెండున గ్రామ సభలలో పంచాయతీ సర్పంచ్లు పాలకమండలి సభ్యులు గ్రామ అధికారులు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్ ఎమ్మార్వో సుజాత ఎంపీ ఓ రత్నాకర్ రావు ఎంఈఓ సంధ్యారాణి సిడిపిఓ శ్రీలత ఆసూరి రమాదేవి జివిల్వి ప్రసాద్ మురళి తదితర ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు

## మిత్రుల ఔదార్యం



**దండేపల్లి,ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)** మండలం లోని మామిడిపల్లి గ్రామానికి చెందిన రంగు స్మార్ట్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందాడు. అతనిది నిరుపేద కుటుంబం పైగా అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు..వారి భవిష్యత్ కోసం అతని మిత్రుడు శీనునాయక్ ఆధ్వర్యంలో, తెలంగాణ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల నుంచి రూ.6,61, 203 విరాళాలు సేకరించాడు..సేకరించిన మొత్తాన్ని స్మార్ట్ భార్య శైలజకు బుధవారం అందించారు..వీరితో పాటు..అతనితో పదోతరగతి చదివిన మిత్రులు కూడా ఆర్థిక సహాయం అందిచనున్నారు..పెద్ద మొత్తం లో మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మిత్రులను పలువురు అభినంధించారు..

## గూడెం క్షేత్రంలో వైభవంగా గిరి ప్రదక్షిణ



**దండపల్లి, ఏప్రిల్ 1:**మంచిర్యాల జిల్లా దండపల్లి మండలంలోని గూడెం శ్రీ రమాసహిత సత్యనా రాయణ స్వామి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. గోదావరి తీరంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అర్చకులు పెరంబు దూరి హరీష్ ఆధ్వర్యంలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు.?ముందుగా గోదావరి తీరంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి భక్తులు కాలినడకన యాత్రగా బయలుదేరారు. స్వామి వారి నామస్మరణతో గూడెం గుట్ట పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బత్తుల చందు, చుంచు సత్తన్న, కర్నాల శ్రీకాంత్, గొల్ల మల్లేష్, కనగంటి కుమార్, కర్నాల అంజన్న, అక్కల సతీష్, వేముల అశోక్, అల్లాం లింగన్న, బత్తుల అజయ్, బత్తుల రక్షిత్, చుంచు సంతోష్, అల్లం మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారులతో నిండి పోయిన భైంసా పోలీస్ క్యాంపు కార్యాలయం

**క్షణమే సమస్యలకు పరిష్కార మార్గం చూపిన ఎస్పీ డాక్టర్ జి జానకిషర్మిల**



**ఖానాపూర్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలోని డివిజన్ల వారీగా సోమవారం నిర్మల్ కేంద్రంగా ప్రతి బుధవారం భైంసా కేం ద్రంగా పోలీస్ శాఖ సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించే కార్య క్రమం నిర్వీ రామంగా కొనసాగుతుంది ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలనిర్వహించిన భైంసా క్యాంపు కార్యాలయంలోఫిర్యాదు దారులు పోటెత్తారు ప్రజలు తమ సమ స్యలను నేరుగా ఎస్పీకి తెలియజేయాలనే ఉద్దేశంతో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చారు ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి సమస్యను ఎంతో ఓర్పుతో తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ జరిపి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుం డా పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఉన్నత స్థాయి అధికారులను నేరుగా కలిసే విధానాన్ని ప్రవేశపెట్టిన ఎస్పీ జానకి షర్మిలకు ఫిర్యాదుదారులు కృతజ్ఞతలు తెలిపారు

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మన్ ఎన్నికకు పగడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడి







**ఖానాపూర్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి )** గత రెండుసార్లు వాయిదా పడ్డ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ఈనెల 4 న శనివారం జరగనున్నం దున ఏర్పాట్లను స్వయంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబం ధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ, మున్సిపల్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏ ర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, తో పాటు ఖానాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పట్టణంలోని వివిధ హనుమాన్ దేవాలయాల్లో జయంతి ఉత్సవాలు

సామూహిక హనుమాన్ చాలీసా

మహా అన్నదాన కార్యక్రమం



**ఖానాపూర్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి )** కలియుగ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ వీర హనుమాన్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని పవిత్ర గౌతమినదా తీరా వివిధ ప్రాంతాల్లో గల దేవాలయాల్లో నేడు గురువారం ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజ పంచామృత సింధూర ఫల అభిషేకాలతో పాటు రుద్ర సహిత పంచసూక్త పారాయణలు విశేష అష్టోత్తర శతనామాలతో పాటు హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివిధ ఆలయాల అర్చకులు తెలిపారు ఆలయాలను ఇప్పటికే ముస్తాబు చేశారు సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని అత్యంత ప్రాచీనమైన శ్రీరాంనగర్లోని సీతారామ ఆంజనేయ స్వామి ఆలయంలో తిమ్మాపూర్ శాంతినగర్ వడ్డెవాడ ఆలయంలో పద్మావతి నగర్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ ఆలయంలో గాంధీనగర్ లోని ఆంజనేయ ఆలయంతో పాటు శివ సాయి క్షేత్రం జంగల్ హనుమాన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మాణమైన సంకట విమోచన పంచముఖ ఆంజనేయ ఆలయం కొమరం భీమ్ చౌరస్తాలో ప్రత్యేక పూజలు ఆలయ పండితులు కీర్తి రాఘవ శర్మ నిమ్మగడ్డ నాగరాజు శర్మ వేద పండితులు ప్రసన్నాంజనేయ చండీ ఉపాసకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ నిమ్మగడ్డ శ్రీనివాస్ శర్మతో పాటు రామోజీల రామకృష్ణ శర్మ పంచముఖ ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర్ ఆచార్యులు ప్రత్యేక అర్చన నైవేద్య హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ చేసి భక్తులకు పంచనున్నారు ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు ప్రతి ఏటా జరిగే హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో మెలగాలని యజ్ఞచార్యులు చక్రపాణి వాసుదేవా చార్యులు వేద పండితులు చక్రపాణి నరసింహమూర్తిలు కోరుతున్నారు హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణాల్లోని అన్ని దేవాలయాల్లో ఆంజనేయ దీక్ష పరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృప కు పాత్రులవుతారు

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నెరడిగొండ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి )** నెరడిగొండ మండలంలోని వడూర్ గ్రామ యువకులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు.అనంతరం, ఈనెల 3వ తేదీ నుండి గ్రామంలో ప్రారంభం కానున్న 'వడూర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని ఈ సందర్భంగా యువకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, స్థానిక నాయకులు భూషణ్, నవీన్ మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు సులువు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 1 ,( ప్రజాజ్యోతి )**వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 50 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పని ముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వా మ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొ న్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## 24 గంటల నిరవధిక దీక్ష గోడ ప్రతులు విడుదల



**మంచిర్యాల, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న 24 గంటల నిరవధిక దీక్షకు సంబంధించిన గోడ ప్రతులను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా దేశం, రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ, దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీగానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ గానీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ గానీ బీసీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు.ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లాలోని బీసీ కులాలు, బీసీ వాదులు ఈ దీక్షకు పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, వేముల అశోక్, మంచెర్ల సదానందం, చెలిమెల అంజయ్య, రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని కల ఉంటుంది





**జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మేయర్ ధర్ని మధుకర్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం లబ్ధిదారులకు శుభాకాంక్షలు**

**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం లోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 49వ డివిజన్‌లో ఫర్జానా బేగం, రుబీనా నహీద్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మేయర్ ధర్ని మధుకర్ కలిసి ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని కల ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆ కలలు సాకారం అవుతున్నాయని పేర్కొన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఫర్జానా బేగం, రుబీనా నహీద్ లాంటి పేద కుటుంబాలకు సురక్షితమైన నివాసం లభించడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. ఇంతకాలం అద్దె ఇళ్లలో లేదా ఇబ్బందికర పరిస్థితుల్లో నివసించిన వారు ఇప్పుడు స్వంత గృహాల్లోకి ప్రవేశించడం తమ జీవితాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇళ్లు కల్పించినందుకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖ గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రికి ఐఎన్టీయూసీ లేఖ

**మెడికల్ బోర్డు కొనసాగింపు, ఉద్యోగాల పరిరక్షణపై స్పష్టత కోరుతూ కోర్ కమిటీ ఆందోళన**



**మంచిర్యాల, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్ల పరిష్కారం, కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణ, ఇప్పటివరకు ఉద్యోగాలు పొందిన వారి పరిరక్షణ వంటి కీలక అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రికి ఐఎన్టీయూసీ లేఖ రాసింది. ఈ విషయాన్ని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రికి లేఖ రాసి, సింగరేణి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ప్రస్తుతం కేరళ రాష్ట్ర ఎన్నికల పర్యటనలో ఉన్నందున, వారు తిరిగి వచ్చిన వెంటనే అపాయింట్మెంట్ తీసుకుని సమస్యల పరిష్కారంపై చర్చించనున్నట్లు తెలిపారు. లేఖ నేపథ్యంలో ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశం నిర్వహించగా, సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసన మండలిలో ఉపముఖ్యమంత్రి చేసిన ప్రకటనల వల్ల సింగరేణి మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగాలు పొందుతున్న కార్మిక కుటుంబాల్లో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. సభ్యులు వివరాల ప్రకారం, 2000 నుండి 2014 వరకు కేవలం 3,800 మంది ఉద్యోగాలు పొందగా, 2018 నుండి క్రమబద్ధంగా నిర్వహించిన మెడికల్ బోర్డు ద్వారా 13,119 మంది డిపెండెంట్లు ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సింగరేణి ప్రాంత కార్మికులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి సుమారు 95 శాతం వరకు అభ్యర్థులను గెలిపించారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు జిల్లాల పరిధిలోని 12 నియోజకవర్గాల్లో సంపూర్ణ మద్దతు అందించి 10 మంది ఎమ్మెల్యేల విజయానికి కారకులయ్యారని పేర్కొన్నారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహణపై ఉపముఖ్యమంత్రి చేసిన తాజా ప్రకటనలతో కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని, ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 8న భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మెడికల్ బోర్డును నిరంతరం కొనసాగిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ప్రత్యర్థి యూనియన్లు, ముఖ్యంగా బీఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ వంటి సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల్లో నమ్మకం పెంపొందించేందుకు మెడికల్ బోర్డును కొనసాగించడంతో పాటు సొంతింటి పథకం, అలవెన్సులు, ఆదాయ రీయింబర్స్‌మెంట్ తదితర 15 ప్రధాన డిమాండ్లను వారం నుంచి పది రోజుల్లో పరిష్కరించాలని కోర్ కమిటీ కోరింది. అవసరమైతే ప్రభుత్వంపై తీవ్ర ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమావేశంలో నిర్ణయించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, పి. ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## తపాలపూర్ గ్రామంలో ఎన్సీడి కార్యక్రమం.



**జన్నారం,ఏప్రిల్1(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని తపాలపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో ఎన్సీడీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారందరికీ మధుమేహం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసి వాటికి సంబంధించిన వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని,అంతేకాకుండా ప్రతినెల వారికి రిస్క్రీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. రక్తపోటు, మధుమేహం వ్యాధుల నివారణకు మంచి ఆహారపు అలవాట్లు, యోగ, మెడిటేషన్ వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మురిమడుగుల కవిత రాజన్న, ఉపసర్పంచ్ మామిడి రాజన్న, హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, మాధవి, పంచాయతీ కార్యదర్శి రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## మంచిర్యాల పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ

**ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని కమిషనర్ ఆదేశం**



**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించా లని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావులకు ప్రత్యేకంగా సూచనలు చేస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకొని ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాల వైపు వచ్చే రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్న నేపథ్యంలో, మంచిర్యాల ఏసీసీ సమీపంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. ప్రమాదాల ప్రధాన కారణాలను గుర్తించి, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలను వెంటనే అమలు చేయాలని, ప్రమాదాల సంఖ్యను తగ్గించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కమిషనర్ సూచించారు.

# మురిపించిన 'చిన్నారుల' గ్రామసభ

**కాసిపేట యూపీఎస్ విద్యార్థుల విన్యాసం**

**దండేపల్లి, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా మారి.. గ్రామంలోని సమస్యలపై గళం విప్పారు. బుధవారం మండలంలోని కాసిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7 తరగతి విద్యార్థులు నిర్వహించిన 'మాక్ గ్రామసభ' అందరినీ ఆకట్టుకుంది. నిజమైన గ్రామసభను తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ పాత్రల్లో ఒదిగిపోయారు.

**సమస్యలపై చర్చ:**
ఈ సభలో సర్పంచిగా గంగాజల, ఉప సర్పంచిగా వరుణ్, పంచాయతీ కార్యదర్శిగా ఆకాంక్ష బాధ్యతలు స్వీకరించారు. వార్డు సభ్యులుగా నటించిన విద్యార్థులు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను సర్పంచి, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు అధికారులు ఏ విధంగా సమాధానం చెప్పాలి, సమస్యల పరిష్కార మార్గాలేమిటన్న అంశాలను విద్యార్థులు ఎంతో చాకచక్యంగా ప్రదర్శించారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్తులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయ బృందం పేర్కొంది. చిన్నారుల వాక్చాతుర్యం, వారు ప్రదర్శించిన ఆత్మవిశ్వాసాన్ని పలు వురు అభినందించారు.

# ఎన్నికల ఎస్ ఐ ఆర్ లో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వామ్యం కావాలి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 1,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)లో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వామ్యం కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో మంచిర్యాల జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, మండల నాయకులతో బుధవారం సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం 2002 సంవత్సరం తరువాత మళ్లీ



దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా త్వరలో ఈ కార్యక్రమం నిర్వహించబ దనున్న నేపథ్యంలో పార్టీ తరపున ప్రతి ఒక్క బూత్‌కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. తప్పులేని ఓటర్ జాబితా తయారీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఎన్నికల సంఘం అధికారుల కు పూర్తి సహకారం అందించా లని కోరారు.



అలాగే ఏప్రిల్ 6న జరగనున్న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మంచిర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు సన్మానం

**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రెండవసారి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్‌తో పాటు ప్రధాన కార్యదర్శి డాక్టర్ హుస్సేనీ ముజీబ్‌కు మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. రెండవసారి కేంద్ర సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన మారం జగదీశ్వర్‌కు మంచిర్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఉద్యోగుల సమస్యలపై కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌తో చర్చించారు. ఇందుకు స్పందించిన జగదీశ్వర్, త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర



సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు సురేష్ బాబు, ఆదిలాబాద్ మాజీ అధ్యక్షుడు సంద అశోక్, రెవిన్యూ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కిషన్, టీఎన్జీవో ఉపాధ్యక్షుడు నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ



**మంచిర్యాల, 1,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని సింగరేణి గెస్ట్ హౌస్, నస్పూర్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు నస్పూర్ అలాగే మంచిర్యాల మండలాలకు చెందిన బిఎల్ఓలకు తహసీల్దార్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణను కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ గడియారం శ్రీహరి బిఎల్ఓలకు శిక్షణ అందించారు. రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వేను ఎలా నిర్వహించాలి అనే విషయంపై బిఎల్ఓలకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ హరిత, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ సంజీవ్ కుమార్, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు. కలెక్టర్ అనుమతితో ఈ శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ నిర్వహించారు.

## ఆసిఫాబాద్ కోర్టులో చలివేంద్రం ప్రారంభం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తీవ్ర ఎండల నేపథ్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్ బాబు విజ్ఞప్తి మేరకు న్యాయవాదులు బానోత్ జగన్ నాయక్, బానోత్ గణేష్ నాయక్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ ఏర్పాటుకు సహకరించారు. జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అనంతలక్ష్మి గారు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ప్రజలకు సేవలో ముందుంటామని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షుడు, కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు.

## అగర్వాడ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యేను ఆహ్వానించిన సర్పంచ్, యువత



**కెరమెరి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** అగర్వాడ గ్రామ పంచాయితీలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి కోవా లక్ష్మి గారిని గ్రామ సర్పంచ్ వాడ్గురే రోజా -సోనాజి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిబాబా యూత్ సభ్యులు కూడా పాల్గొని ఎమ్మెల్యే గారికి ఆహ్వానం అందజేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయితీకి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా బోర్వెల్, కాంపౌండ్ వాల్, షెడ్ తదితర అంశాలపై గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోవా లక్ష్మి గారు సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెద్దలు నారాయణ్, చటరే దత్తు, త్రీసుల వసంత్ రావ్, అలాగే సాయిబాబా యూత్ సభ్యులు సుధాకర్, నానాజీ, గణపతి, ఉసమ శేకర్, తిరుపతి, శ్రీకాంత్, మరౌతి భీమ్ రావ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంవత్సరం శ్రీరాంపూర్ లో భూగర్భగనులు ఉత్పత్తిలో మంచి ఫలితాలు సాధించాయి

**భూగర్భగనుల జీవిత కాలం పెంపుతో ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**




**మంచిర్యాల, 1,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** 2025--26 ఆర్థిక సంవత్సరంలో శ్రీరాంపూర్ ఏరియాలో భూగర్భ గనులు ఉత్పత్తిలో మంచి ఫలితాలు సాధించాయని, భూగర్భ గనుల జీవితకాలం పెంపుతో ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా 2025--26 సంవత్సరానికి సంబంధించిన ఉత్పత్తి గణాంకాలతో పాటు, మార్చి నెలలో సాధించిన ఉత్పత్తి వివరాలను మరియు 2026--27 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన లక్ష్యాలను మీడియాకు వివరించారు. మార్చి నెలలో 5,69,500 టన్నుల లక్ష్యానికి గాను 2,77,966 టన్నుల ఉత్పత్తి సాధించగా, 2025--26 వార్షిక లక్ష్యం 65 లక్షల 16 వేల టన్నులకు గాను 44,06,291 టన్నులు సాధించినట్లు తెలిపారు.ఈ ఏడాది ఎస్ఆర్పీ--1, ఆర్కేఎన్టీ గనులు 100 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించగా, ఆర్కే--5, ఆర్కే--7 గనులు లక్ష్యానికి దాదాపుగా చేరువయ్యాయని చెప్పారు. ఎస్ఆర్పీ--3, 3ఏ, ఐకే--1ఏ గనులు కూడా ఉత్పత్తిలో మంచి ప్రగతి సాధించాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఆర్కేఎన్టీ గని వార్షిక లక్ష్యాన్ని సుమారు 40 రోజుల ముందుగానే పూర్తి చేసి ముందువరుసలో నిలిచిందని, శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణంగా నిలిచిందని అన్నారు. ఎస్ఆర్పీ--1 గని కూడా 22 రోజుల ముందుగానే లక్ష్యాన్ని పూర్తిచేసిందన్నారు. ఉపరితల గనుల్లో ఓబీ కాంట్రాక్టర్ల ఒప్పంద సమస్యల కారణంగా ఓవర్‌బర్డెన్ తొలగింపు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడి, మొత్తం వార్షిక లక్ష్య సాధనలో కొంత వెనుకబాటు ఏర్పడిందని వివరించారు.2026--27 ఆర్థిక సంవత్సరానికి 64 లక్షల 30 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని యాజమాన్యం నిర్దేశించిందని, ముందస్తు ప్రణాళికలతో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు.గని ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం పొందిన ఉద్యోగికి ఉచిత ప్రమాద బీమా పథకం కింద యూనియన్ బ్యాంక్ అధికారులతో కలిసి మార్చి 27న కోటి రూపాయల చెక్కు అందజేసినట్లు తెలిపారు. ఏరియా వ్యాప్తంగా తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ముందస్తు ప్రణాళికలతో నిరంతర నీటి సరఫరా కొనసాగుతున్నదని చెప్పారు.కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా మెడికల్ ఇన్‌వాలిడేషన్ పొందిన ఉద్యోగుల వారసులకు 3,828 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే 277 మంది ఉద్యోగులకు ఎస్ఎల్పీ చెల్లింపులు, 21 మందికి ఎంఎంసీ చెల్లింపులు జరిపినట్లు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన 9,734 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ పథకం కింద మెడికల్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జీఎం ఎన్ సత్యనారాయణ, డిజీఎం ( పర్సనల్) అనిల్ కుమార్, ఐ ఈ డి డిపార్ట్మెంట్, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ల అధికారులు, సుమలత, రాజన్న, ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

# శ్రీరాంపూర్ ఏరియాకు ఆర్థికంగా అంతా శుభం కలగాలి







**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా లక్ష్మీదేవికి పూజలు**

**మంచిర్యాల,1 ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు నూతన ఆర్థిక సంవత్సరంలో ఆర్థికంగా సమృద్ధి చేకూరాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ లక్ష్మీదేవిని ప్రార్థించారు.2026--27 ఆర్థిక సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించు కుని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో లక్ష్మీ పూజను ఘనంగా, భక్తి పూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏజీఎం (ఫైనాన్స్) శ్రీమతి సుమలత ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా జీఎం మునిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.సింగరేణి వ్యాప్తంగా ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి రోజు ఫైనాన్స్ విభాగంలో లక్ష్మీ పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2025--26 ఆర్థిక సంవత్సరం ముగిసిన అనంతరం బుధవారం నుంచి 2026--27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి, ముఖ్యంగా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో అధిక లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో సంస్థకు అభివృద్ధి, శ్రేయస్సు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్వో టూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, అధికారుల సంఘం శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (ఆడిట్) దామోదర్ రావు, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, ఏరియా పర్చేస్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఫైనాన్స్ విభాగం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలింపు

**-- ట్రాక్టర్లు పట్టివేత**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ కె. హరిత కఠిన చర్యలు చేపట్టారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు మెరుపు దాడులు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. కాగజ్‌నగర్ పరిధిలో పెద్ద వాగు నుంచి రాంపూర్ గ్రామానికి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకోగా, ఆసిఫాబాద్‌లో ఏఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో మరో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జనాభా లెక్కల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** జనాభా లెక్కల ప్రక్రియలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర అత్యంత కీలకం కలెక్టర్ కె. హరిత ఏప్రిల్ 01 జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముగిసిన మూడు రోజుల శిక్షణా తరగతులు రాబోయే 'జనాభా లెక్కలు 2027' ప్రక్రియను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో గత మూడు రోజులుగా (మార్చి 30 నుండి ఏప్రిల్ 1 వరకు) ఫీల్డ్ ట్రైనర్ల కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం బుధవారంతో పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మండల స్థాయి గణికులు (సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రతి మండలం నుండి ఒకరు చొప్పున ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేసి, వారికి ఈ మూడు రోజుల పాటు సమగ్రమైన శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్ని అన్నారు జనాభా లెక్కల సేకరణలో అనుసరించాల్సిన పద్ధతులు, సాంకేతిక అంశాలపై ఫీల్డ్ ట్రైనర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగింది అన్నారు ఫీల్డ్ ట్రైనర్లు క్షేత్రస్థాయిలో గణికులు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, డేటా సేకరణలో నాణ్యతను పెంచాలని సూచించారు. ప్రతి ఇంటి సమాచారాన్ని అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సి.పి.ఓ. వాసుదేవ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ హుస్సేన్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, శిక్షణ పొందిన ఫీల్డ్ ట్రైనర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయా న్ని సందర్శించిన ఆయన పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాల లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బోధనను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నిర్వహించాలని సూచించారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో పరస్పరంగా మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ధ్రువపత్రాల జారీని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమయపాలన పాటించని 11 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎప్పటి కప్పుడు అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ సేవలు అందించాలని అన్నారు. తదుపరి బట్వాన్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి దళితుల అభివృద్ధి కోసం పాటుపడాలి

## డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

## ఘనంగా జిల్లా కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి 2వ జిల్లా మహాసభ






**మంచిర్యాల, 1,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ని సిపిఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి 2వ జిల్లా మహాసభను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా విడుదల చేయకుండా దళితుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. తక్షణమే సబ్ ప్లాన్ నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేసి దళితుల అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపై హింస మూడు రెట్లు పెరిగిందని, ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024–25 బడ్జెట్‌లో దళితుల కోసం రూ. 42 వేల కోట్లు ప్రకటించినప్పటికీ, అందులో 16 వేల కోట్లు మాత్రమే కేటాయించి, సుమారు 6 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ లెక్కన ప్రభుత్వం కేటాయింపులు ఎంత మేర అమలవుతున్నాయో స్పష్టమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'అంబేద్కర్ అభయ హస్తం' పథకం కింద 12 లక్షలు తక్షణమే విడుదల చేసి దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి ఘటనలు తగ్గుతాయని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల ఆందోళన



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో క్రైస్తవ పాస్టర్ లు దళిత క్రైస్తవులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవ పాస్టర్లు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాకు నష్టం కలిగించే విధంగా ఉంది. అని నిరసన తెలిపారు 1950లో రాష్ట్రపతి ద్వారా ఇచ్చిన ఉత్తర్వులు మూడు దఫాలుగా మార్చారని అన్నారు మొట్టమొదటిగా హిందూ దళితులే రిజర్వేషన్లు పొందాలి అని ఉన్నది 1956 సిక్కు మతంలో మార్పు చేసినారు. అదేవిధంగా 1990లో బౌద్ధ మతంలో దళితులకు వెసులుబాటు ఇచ్చారు. అదే చట్టం మాకు ఎందుకు వర్తించదు. క్రైస్తవంలో ఉన్న మాపై ఉన్న అంటరానితనం చిన్న చూపు పోలేదు. ఇది సుప్రీంకోర్టు ఒక కమిటీ వేసి మాల, మాదిగ క్రైస్తవుల వాడలో తిరిగి మా జీవన విధానం పై అధ్యయనం చేసి మాకు దళిత క్రైస్తవులకు దళిత హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమములో రెవరెండ్ పొన్నాల జయానంద్, రెవరెండ్ జి. విల్సన్, రెవరెండ్ సాలోమోను రాజు, రెవరెండ్ ప్రిన్స్ సుప్రీమ్, రెవరెండ్ రాజేష్ పాల్, రెవరెండ్ తిమోతి, రెవరెండ్ నిరీక్షణ్, రెవరెండ్ జాషువా, పాస్టర్ చంద్రశేఖర్, పాస్టర్ నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిరికొండ గ్రామసభ

**సర్పంచ్ బొడ్డు దత్తాత్రి**




**సిరికొండ, ఏప్రిల్ 1,( ప్రజా జ్యోతి)** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన సిరికొండ గ్రామ సభ నేడు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బొడ్డు దత్తాత్రి తెలిపారు. ఈ గ్రామ సభ కు అధికారులు, వార్డు స భ్యులు, సిరికొండ గ్రామ ప్రజ లు తదితరులు పాల్గొని సిరి కొండ గ్రామ అభివృద్ధి పథంలో భాగస్వాములు కావాలని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆద ర్శంగా నిలపాలని ఆకాంక్షించారు. నేడు గ్రామంలో జరిగే గ్రామసభ"కు ప్రజలందరూ, వార్డు సభ్యులు, అధికారులు తప్పక హాజరుకావాలని కోరా రు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, అంగ న్ వాడీ టీచర్లు ఆయాలు, వార్డు సభ్యులు (అన్ని వార్డు ల వారు) విలేజ్ రెవెన్యూ ఆఫీ సర్ (జీపిఓ) వ్యవసాయ విస్త రణ అధికారి (ఏఈఓ )ఏఎన్ ఎం (ఏఎన్ఎం) ఆశా వర్క ర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, విలేజ్ ఆర్గనైజేషన్ అసి స్టెంట్ (వివోఏ), విద్యుత్ శాఖ లైన్‌మెన్ స్కూల్ హెడ్ మా స్టర్, మండల స్థాయి అధి కా రులు ఎం.పి.డి.ఓ, తహశీల్దార్ మండల విద్యాశాఖాధికారి, మండల వ్యవసాయ అధికారి మండల పంచాయతీ అధికారి కూడా హాజరై తమ వార్డుల స మస్యలు, గ్రామ అభివృద్ధి ప నులపై చర్చించి, సిరికొండ గ్రా మాన్ని ఉన్నత శిఖరాలకు తీ సు కెళ్లేందుకు అందరి సహకా రం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఈ గ్రామసభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయకుంటే నిరవధిక సమ్మె తప్పదు

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి**



**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**లేబర్ కోడ్‌లను రద్దు చేయకపోతే నిరవధిక సమ్మెకు దిగక తప్పదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఆర్కే-7 గనిని బుధవారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలు చేయనున్న లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని దేశవ్యాప్తంగా సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలు పరస్పరం విమర్శలు చేసుకున్నా, కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను అమలు చేయడాన్ని సహించబో మన్నారు. కొన్ని కార్మిక సంఘాలు నిరసనకు వెనుకడుగు వేయడం సమంజసం కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేబర్ కోడ్‌ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ విషయంలో అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీ ముందుండి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రంలో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకమని చెప్పుకుంటూనే, రాష్ట్రంలో కార్మిక సంఘాలు సమర్పించి న వినతిపత్రాలపై స్పందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని వెల్లడిస్తోందని విమర్శించారు. సింగరేణి సమస్యల పరిష్కారానికి ఒంటరి పోరాటాలు కాకుండా అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా జేఏసీ ఏర్పాటు చేసి పోరాటం చేయాలని ఏఐటీయూసీ నాయకులకు సూచించారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, వేతన ఒప్పందానికి అవసరమైన కమిటీ ఏర్పాటులో ఆలస్యం జరుగుతోందని అన్నారు. ఎనర్జీ రంగంలో పెద్ద ఎత్తున నిరవధిక సమ్మెకు సిద్ధమవు తున్న నేపథ్యంలో కార్మికులందరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ మెల్లం శ్రీధర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సమ్మయ్య, గడ్డం శంకర్, రాకేష్, అభిలాష్, ఆర్కే న్యూ టెక్ పిట్ సెక్రటరీ సదానందం, పుల్లారావు, సందీప్, ప్రతాప్, భగవాన్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. బుధవారం సిర్పూర్ (టి) మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతిరోజూ హాజరు నమోదు చేయాలని సూచించారు. వేసవి కాలంలో రోగులకు అవసరమైన అవగాహన కల్పించి, మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచడంతో పాటు ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. రోగులతో స్నేహభావంతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, తహసీల్దార్ రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన 2027 సన్నాహ కాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** జనగణన-- 2027 సన్నాహ కాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం తహసీ ల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జనగణన ప్రక్రియ దేశ అ భివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని, అందువల్ల ప్రతి దశను కచ్చితంగా, సమయపా లనతో పూర్తి చేయాలని అధి కారులకు దిశానిర్దేశం చేశారు. గృహ సముదాయాల గుర్తింపు (హౌజ్ లిస్టింగ్), బ్లాకుల విభజన, డేటా నమోదు వంటి అంశాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసర మైన శిక్షణ, అవగాహన కల్పించడంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని తెలిపారు. సాంకేతిక వేదికల విని యోగంలో అధికారులు నైపు ణ్యం సాధించి, సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన ప నుల్లో సమన్వయం ఎంతో కీ లకమని పేర్కొన్న కలెక్టర్, త హసీల్దార్లు తమ పరిధిలోని సి బ్బందిని సమర్థవంతంగా ప ర్యవేక్షిస్తూ, ఎటువంటి సమ స్యలు తలెత్తకుండా ముంద స్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దశలోపు రోగతిని పర్యవేక్షిస్తూ, అవసర మైనచోట తక్షణ చర్యలు తీ సుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, తహసీ ల్దార్లు, ఇతర శాఖల అధికారు లు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ఉపాధ్యాయులే భావి భారత నిర్మాతలు

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





**నెరడిగొండ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):**ఉపాధ్యాయులు లేనిదే విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం అసాధ్యమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కుంటాల ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న జి. అంబరావ్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబరావ్ దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

"అంబరావ్ తన సర్వీసు కాలంలో విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించి విద్యాబుద్ధులు నేర్పారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి ఆయన. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా వెంటనే మా దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారమయ్యేలా చూసేవారు. పదవీ విరమణ పొందినప్పటికీ, భవిష్యత్తులోనూ విద్యార్థినులకు తగిన దిశానిర్దేశం చేస్తూ సమాజ సేవలో కొనసాగాలి" అని కోరారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అంబరావ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి పాత లేబర్ చట్టాల్ని కొనసాగించాలి

ఏప్రిల్ 1 న బ్లాక్ డే నిరసన కార్యక్రమం

**సునారికారి రాజేష్ ఐ ఎఫ్ టు యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు**



**ఖానాపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )**ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని తాపీ మేస్త్రి సంఘం కార్యాలయం ఎదుట ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 ఒకటిన బ్లాక్ డే పాటించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఐఎఫ్టియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతాయని వీటిని రద్దు చేయాలని పాత లేబర్ చట్టాలను కొనసాగించాలని గత ఐదు సంవత్సరాలుగా దేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు సమ్మెలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగిరాలేదని చివరికి ఈ ఏప్రిల్ 1తేదీ నుండి అమలు చేయుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనివలన కార్మిక వర్గానికి రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కార్మిక వర్గం అంతా ఐక్యంగ ప్రతిఘటించి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు అయ్యేంతవరకు పోరాడాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతను నిర్ధారించడంలో తీవ్ర ఆ స్పష్టత ఉన్నది. అసంఘటిత కార్మికులకు ఉన్న ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సాంఘిక భద్రత కూడా లేకుండా పోతుంది. కార్మిక చట్టాల భౌతిక ఉనికిని అస్తిత్వాన్ని ధ్వంసం చేసి కార్మిక వర్గం మౌలిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై నిరంతరాయ సమరశీల కార్మిక పోరాటాలను మనసయించాల్సిన అవశ్యకత కార్మిక వర్గంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు ఆడెపు గణేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఉపాలి, మేస్త్రి సంఘంమండల అధ్యక్షులు ఇస్తారి, కడకుంట్ల నర్సింహులు, సార పాక రాజన్న, కోమటిపల్లి భీమయ్య, రవి, చిన్న రాజన్న, లక్ష్మణ్, రాజేశ్వర్, చిన్న నరసయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో తెలంగాణ హక్కులపై గట్టిగా స్వరం వినిపించిన పెద్దపల్లి ఎంపీ




**మంచిర్యాల, 1 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పార్లమెంట్‌లో బుధవారం మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై విస్తృతంగా ప్రస్తావించారు. 1969 తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేస్తూ, అప్పటి పోరాట స్ఫూర్తి ఇప్పటికీ అవసరమే నని అన్నారు. ఆ సమయం లో కాకా వెంకట స్వామి సహా అనేక మంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించారు. "నీళ్లు, నిధులు, నియామ కాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే కారణంతోనే ఉద్యమం జరిగింది. కానీ ఈ రోజు వరకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు" అని ఆయన అన్నారు. నీటి అంశంలో ముఖ్యంగా కృష్ణా, గోదావరి నదుల నీటి నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత బంకచర్ల ప్రాజెక్టు అమల్లోకి వస్తే తెలంగాణకు హక్కుగా రావాల్సిన సుమారు 200 టీఎంసీల నీరు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతం ఎండబారే పరిస్థితి తలెత్తుతుందని రికార్డుల్లో ఉంచాలని కోరారు. కేంద్ర నిధుల కేటాయింపులో అసమానత ఉందని విమర్శిస్తూ, తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో కూడా నిధుల పంపిణీ సమానంగా జరగడం లేదన్నారు. విమానా శ్రయాల విషయంలో కూడా తీవ్ర అసమానత ఉందని ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో మాత్రం పరిమిత సదు పాయాలే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేసినప్పటికీ పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో వెనుకజల సమస్యలు తీవ్రమవుతు న్నాయని, దాదాపు రెండు లక్షల మంది ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల విషయంలో పరిశ్రమల మార్గం, అర్ధవాహక తయారీ కేంద్రం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు రావాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు మళ్లుతున్నా యని అన్నారు. రైతులు, ప్రజలు నష్టపోతున్నారన్నారు. "తెలంగాణ హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. జైహింద్... జై తెలంగాణ అని ముగించారు.

# శ్రీరాంపూర్‌లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సలహాదారు తరుణ్ కత్తుల క్షేత్రస్థాయి పర్యటన



పర్యావరణ షరతుల అమలు, అభివృద్ధి పనులపై సమగ్ర తనిఖీ






**మంచిర్యాల, 1,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతా వరణ మార్పుల మంత్రిత్వశాఖ సలహాదారు తరుణ్ కత్తుల బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలో విస్తృత క్షేత్రస్థాయి పర్యటనను నిర్వహించారు. సింగరేణి సంస్థలో పర్యా వరణ అనుమతుల ప్రకారం చేపడుతున్న పనులు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల అమలును ఆయన ప్రత్యక్షంగా పరిశీ లించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, జీఎం (పర్యావరణం) సైదులు గారితో కలిసి ఐకే 1(ఏ), ఆర్కే 6, ఎస్ఆర్పీ 3 గనుల పరిధిలోని పరిసరాలు, సమీప గ్రామాల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా చేపడుతున్న చర్యలపై అధికారులను ప్రశ్నిస్తూ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ పరిధిలోని బటర్‌ఫ్లై పార్క్, ఇందారం, టేకుమట్ల గ్రామాల్లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్స్, సోలార్ లాంపులు, తాగునీటి బోర్లు పరిశీలించారు. ఐకే 1(ఏ) భూగర్భ గనిలో వాస్తవ పరిస్థితులను సమీక్షించిన ఆయన, గని ప్రాంగణంలోని మినీ పార్క్, ఇంకుడు గుంతలు, రహదారుల వెంట చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్, సోలార్ లైట్లను పరిశీలించారు. ఇటీవల బొగ్గు ఉత్పత్తి నిలిపివేసిన ఆర్కే 6 గనిలో పునర్వినియోగ చర్యలు, కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, సమీప ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ వద్ద చేపట్టిన డ్రైనేజీ మరమ్మత్తుల పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నస్పూర్‌లోని ప్రాణహిత స్టేడియంలో ఓపెన్ జిమ్, షిర్కే సెంటర్ సివిల్ కార్యాలయం ప్రాంగణంలోని ఆర్వో ప్లాంట్, రాయల్ టాకీస్ నుంచి ఎస్ఆర్పీ 3 మార్గంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు, సోలార్ లైట్లు పరిశీలించారు. చివరగా ఎస్ఆర్పీ 3 గని పరిసరాల్లో సర్ఫేస్ ఫిల్టర్ బెడ్, మ్యాన్ రైడింగ్ స్టేషన్, గని ప్రాంగణంలోని పచ్చదనాన్ని పరిశీలించారు. పర్యటనకు ముందు జీఎం కార్యాలయంలో పర్యావరణ అనుమతుల మేరకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం ఐకే ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి ఆధ్వర్యంలో తరుణ్ కత్తులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, జీఎం (పర్యావరణం) సైదులు, ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఆర్కే 5 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, కార్పొరేట్ పర్యావరణ విభాగం అదనపు మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్, ఎం. సునీల్, సురేష్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆఫీసర్ హనుమాన్ గౌడ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సంఘాలకు అవార్డులు లభించడం గర్వకారణం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 1 ,( ప్రజాజ్యోతి ).** జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఒ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా డ్రోన్ అందుకున్న మాక్స్ సభ్యులు



**సారంగాపూర్, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి** మండలంలోని కౌట్ల(బి)గ్రామంలో రైతులు,రైతుల సహకారంతో ఏర్పడ్డ మ్యాక్స్ కు ఆధునిక పద్ధతులలో వ్యవసాయానికి ఉపయోగపడుతున్న పరికర మైన డ్రోన్ ను ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే మొదటిసారిగా 40 శాతం సబ్సిడీతో కలెక్టర్ అభిలాష అభినవ్ రైతులకు డ్రోన్ పరికరాన అందించరు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటీసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాక్స్ అధ్యక్షులు భూమారెడ్డి,మండల ఉపసర్పంచుల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సరెడ్డి,సభ్యులు సాయందర్ రెడ్డి, మోహన్ రెడ్డి,పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ అభివృద్ధి అధికా రిగా ధారావత్ సోనియా బా ధ్యతలు స్వీకరణ



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాదు జిల్లా బిసి సంక్షేమ, అభివృద్ధి అధికారిగా ధారావత్ సోని యా బుదవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. సోనియా బాధ్యత లు చేపట్టిన సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కా ర్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాద పూ ర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ ద్వారా కార్యకలాపాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథ కాలను సమర్ధవంతంగా అమలు అయ్యేలా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలె క్టర్ సూచించారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**...జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చట్టం--శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ, సీఐ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల ధారణ ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తుంది



మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఆధ్యాత్మిక మార్గంలో అయ్య ప్ప స్వాముల మాల ధారణ ఎంతో స్ఫూర్తి ప్రేరణతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొం దిస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం చందా బెల్లూరి అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణ పతి హోమం, కోనేరు ఆరట్టు పడిపూజ కార్యక్రమాన్ని నిర్వ హించగా మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు జోగు రామన్న ని ఘనంగా స్వాగతించి శాలు వాతో ఘనంగా సత్కరించా రు. అనంతరం వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ అయ్యప్ప స్వాముల కటిన దీక్షలు నేటి తరానికి ఎం తో స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అన్నారు. యువత అధిక సం ఖ్యలో మాలధారణను చేస్తూ భక్తి మార్గంలో పయనించడం అభినందనీయమన్నారు. భక్తి మార్గాన్ని పెంపొందిస్తూ గత కె సిఆర్ ప్రభుత్వంలో లోక క ళ్యానార్థం కేసీఆర్ యాగాలు సైతం నిర్వహించి, ప్రభుత్వ ని ధులతో ఆలయాలను నిర్మిం చడమే కాకుండా ఆధ్యాత్మి కంతో పాటు ఐక్యతా భావం నెలకొనేలా కేసీఆర్ కృషి చే శారని జోగు రామన్న అన్నా రు. ఈ కార్యక్రమంలో బెల్లూరి అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు చందా గణేష్ గు రుస్వామి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి సత్యం గురుస్వామి, కోశాధికారి గౌరు లక్ష్మణ్ గురు స్వామి, ఉపాధ్యక్షులు ఏను గు రాకేష్ రెడ్డి, సంయుక్త కా ర్యదర్శి నర్సింగ్ రావు, దారట్ల జీవన్ గురుస్వామి, భూశెట్టి మహేందర్ గురు స్వామి, కల మరుగుల సంతోష్, రొడ్డ గోపి, నేను వెంకట్ రెడ్డి, ఏడు గంగా రెడ్డి, శివ, దర్శనాల అశోక్ స్వామి, అంగిలి శ్రీనివాస్, టిం గం నరేష్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అడుగు అభివృద్ధి వైపు

**-ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**ప్రతి అడుగు అభివృద్ధి వైపు అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం పేర్కొన్నారు. బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుకునే దిశగా అడుగులు వేస్తానని, ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన ప్రజా సమస్యలకై అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి వైపే వెళ్తానని తెలిపారు. ఇట్టి సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈనెల 6వ తేదీన బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నూరు బి గ్రామ ప్రజలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలిని పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్



**బజార్ హత్నూర్, ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి బు ధవారం ఆదిలాబాద్ డిసిసి అ ధ్యక్షుడు డా నరేష్ జాదవ్ ప రిశీలించారు. ప్రజా పాలన - ప్ర గతి ప్రణాళిక 99 రోజుల కా ర్యక్రమంలో భాగంగా ఆది లా బాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో ఈనెల 6 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుము ల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహా దారులు పి సుదర్శన్ రెడ్డి, జి ల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రానున్న సంద ర్భంలో సభా స్థల ఏర్పాట్లను జిల్లా ప్రభుత్వ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజ కవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తో కలిసి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ పరిశీలించారు. ఈ సం దర్భంగా డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వా త ఆదిలాబాద్ జిల్లాకి రావడం ఇది నాలుగవ సారని, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కట్టుబడి ఉ న్నారు అనడానికి ఇది నిదర్శ నమని ఆయన అన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు జిల్లాగ్రం థాలయ చైర్మన్ మల్లెపూల న ర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయ కులు ఏలేటి అశ్విన్ రెడ్డి, పిప్రి గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, జి ల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మా రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆసిఫ్ ఖా న్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొముర్రం కోటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు లోలపుపోశెట్టి, బద్దం పురుషో త్తం రెడ్డి, ఇచ్చోడ మండలకాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్లెం నా రాయణ రెడ్డి, బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కె పాండురంగ, బోథ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బోథ్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సింగరేణిలో ఉత్పత్తి పతనం... లక్ష్యానికి దూరం...

## 72 మిలియన్ టన్నుల లక్ష్యం -- 58 మిలియన్ టన్నులకే పరిమితం

## గత ఏడాదితో పోలిస్తే 1.10 కోట్ల టన్నుల తగ్గుదల-- వ్యవస్థలో లోపాలే కారణమా?

**మంచిర్యాల, 1,ఏప్రిల్ ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశవ్యాప్తంగా ఆర్థిక ఆధారస్తంభంగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బొగ్గు ఉత్పత్తి 2025-26 ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పడిపోయింది. ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు 12 నెలల కాలానికి సంస్థ నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యానికిగాను కేవలం 58,00,40,55 టన్నుల ఉత్పత్తి మాత్రమే నమోదైంది. అంటే లక్ష్య సాధన 81 శాతానికి పరిమితమైంది. ఇది సంస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**గత ఏడాదితో పోలిస్తే భారీ పతనం....**

గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి మొత్తం బొగ్గు ఉత్పత్తి 6,90,06,396 టన్నులు ఉండగా, ఈ ఏడాది అది గణనీయంగా తగ్గి 5.8 కోట్ల టన్నులకు చేరింది.దీంతో సుమారు 1.10 కోట్ల టన్నుల తగ్గుదల (-15.9 శాతం) నమోదైంది.ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాల్సిన సమయంలో ఇలా తగ్గుదల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

**ఏరియాల పనితీరు -- మిశ్రమ ఫలితాలు.....**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియాల వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల లక్ష్యాలను మించగా, మరికొన్నిచోట్ల తీవ్ర వెనుకబడటం కనిపించింది.లక్ష్యాన్ని మించిన ఏరియాలుదసత్తుపల్లి ఏరియా 103 శాతం బెల్లంపల్లి ఏరియా 101 శాతం సాధించి మెరుగైన పనితీరును నమోదు చేశాయి.

**సమీపించిన ఏరియాలు.....**

కొత్తగూడెం, మణుగూరు ఏరియాలు 92 శాతం, రామగుండం-2 ఏరియా 89 శాతం సాధించి లక్ష్యానికి చేరువయ్యాయి. తీవ్రంగా వెనుకబడిన ఏరియాల్లో ఎల్లందు ఏరియా 49 శాతం మాత్రమే సాధించగా, అడ్రియాల ప్రాజెక్ట్ కేవలం 11 శాతంతో తీవ్ర వైఫల్యాన్ని చవిచూసింది. భూపాలపల్లి ఏరియా 60 శాతం, శ్రీరాంపూర్ 68 శాతం, మందమర్రి 71 శాతం వద్దే ఆగిపోయాయి.ఈ గణాంకాలు సంస్థలో ఉత్పత్తి అసమానతలను స్పష్టంగా చూపిస్తున్నాయి.



**ఉత్పత్తి తగ్గుదలకు కారణాల విశ్లేషణ...**

భూగర్భ గనుల్లో సమస్యలు

అండర్‌గ్రౌండ్ గనుల్లో భూగర్భ పరిస్థితులు క్లిష్టంగా ఉండటం, యాంత్రీకరణ తక్కువగా ఉండటం వల్ల ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోలేకపోయాయి. ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆటంకాలు భూసేకరణ సమస్యలు, ఓబీ సమస్య, పర్యావరణ అనుమతుల ఆలస్యం, యంత్రాల పనితీరులో లోపాలు ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపాయని భావిస్తున్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ వైఫల్యం భారీ పెట్టుబడులు పెట్టినప్పటికీ అడ్రియాల ప్రాజెక్ట్ ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడం సంస్థకు పెద్ద దెబ్బగా మారింది. నిర్వహణలో లోపాలు? ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ఏరియాల్లో సమయానికి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**యువత -- అవకాశమా? సవాలా?**

ఇటీవలి నియామకాలతో యువత సంఖ్య పెరిగినా, అనుభవం లోపం, శిక్షణలో కొరత, ఫీల్డ్ స్థాయిలో మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల వారి సామర్థ్యం పూర్తిగా వినియోగంలోకి రాలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే సరైన శిక్షణ, ఆధునిక సాంకేతిక మద్దతు అందిస్తే యువతే ఉత్పత్తి పెంపుకు ప్రధాన బలం కావచ్చుని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బాధ్యత ఎవరిపై?**

ప్రస్తుత పరిస్థితులపై కార్మిక సంఘాలు, నిపుణులు కీలక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి: ప్రాజెక్ట్ ప్రణాళికలో లోపాలున్నాయా? మేనేజ్‌మెంట్ పర్యవేక్షణ బలహీనమైందా? యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం జరిగిందా? భూసేకరణ సమస్యలను ముందుగానే పరిష్కరించలేకపోయారా?

**ముందున్న దారి**

సింగరేణి తిరిగి పుంజుకోవాలంటే ఉత్పత్తి ప్రణాళికను పునఃసమీక్షించాలి ఆధునిక యంత్రాలు, సాంకేతికత వినియోగం పెంచాలి యువ ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి ప్రాజెక్ట్‌లపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలి

**ముగింపు**

సింగరేణిలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నమోదైన ఉత్పత్తి తగ్గుదల సాధారణ విషయం కాదు. ఇది సంస్థలో లోతైన వ్యవస్థాపక లోపాల సంకేతంగా భావించాల్సిన అవసరం ఉంది.లక్ష్యాలను నిర్దేశించడం మాత్రమే కాదు... వాటిని సాధించడానికి సమగ్ర ప్రణాళిక, కట్టుదిట్టమైన అమలు అవసరం."సింగరేణి మళ్లీ పుంజుకుంటుందా? లేక ఉత్పత్తి పతనం కొనసాగుతుందా?" అన్న ప్రశ్నకు సమాధానం రాబోయే సంవత్సరంలో తెలుస్తుంది.

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 1, ( ప్రజాజ్యోతి )**జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి అంబారావు సేవలు మరువలేనివి

- ఆడే గజేందర్



**నేరడిగొండ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని బుగ్గారం (బి) గ్రామానికి చెందిన పీజీ హెచ్‌ఎం అంబారావు పదవి విరమణ మహోత్సవం బుధవారం కుంటాల (కె) ఆశ్రమ పాఠశాలలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై, అంబారావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, విద్యాశాఖలో అంబారావు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం కూడా వారు సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు అంబారావు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత క్రైస్తవుల ఆందోళన



**ఏప్రిల్,1 సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి: ప్రజా జ్యోతి :----** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం క్రైస్తవ పాస్టర్ లు దళిత క్రైస్తవులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవ పాస్టర్లు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాకు నష్టం కలిగించే విధంగా ఉంది. అని నిరసన తెలియజేశారు. 1950లో రాష్ట్రపతి ద్వారా ఇచ్చిన ఉత్తర్వులు మూడు దఫాలుగా మార్చాలని అన్నారు. మొట్టమొదటిగా హిందూ దళితులే రిజర్వేషన్లు పొందాలి . కానీ 1956 సిక్కు మతంలో మార్పు చేసినారు.అదేవిధంగా 1990లో బౌద్ధ మతంలో దళితులకు వెసలుబాటు ఇచ్చారు. అదే చట్టం మాకు ఎందుకు వర్తించదని అన్నారు.క్రైస్తవంలో ఉన్న మాపై ఉన్న అంటరానితనం చిన్న చూపు పోలేదని తెలిపారు.ఇది సుప్రీంకోర్టు ఒక కమిటీ వేసి మాల, మాదిగ క్రైస్తవుల వాడలో తిరిగి మా జీవన విధానం పై అధ్యయనం చేసి మాకు దళిత క్రైస్తవులకు దళిత హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో రెవరెండ్ పొన్నాల జయానంద్, రెవరెండ్ జి.విల్సన్, రెవరెండ్ సొలొమోను రాజు, రెవరెండ్ ప్రిన్స్ సుప్రీమ్, రెవరెండ్ రాజేష్ పాల్, రెవరెండ్ తిమోతి, రెవరెండ్ నిరీక్షణ్, రెవరెండ్ జాషువా, పాస్టర్ చంద్రశేఖర్, పాస్టర్ నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలి







జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండ కూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పిప్రి గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉం చుకుని, సీఎం సభకు సుమారు 30 వేల నుండి 50 వేల మంది ప్రజలు హాజర య్యే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు డబుల్ బ్యారికేటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు కల్పించాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం సభా ప్రాంగణంలోపలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్ర తను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా షా మియానాలు, నీడ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఐసీయూ అంబులెన్సులతో పాటు అత్యవసర మందు లతో సిద్ధంగా ఉండాలని కలెక్ట ర్ స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పా ర్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోక లను క్రమ బద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికీ ప్రత్యేక గు ర్తింపు కార్డులు జారీ చేయాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మ ర్మాట్, ఆర్ డి ఓ స్రవంతి, డి ఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖ ల అధికారులు, ప్రజాప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమురం భీమ్ జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు



-- ఏప్రిల్ 1 నుంచి 30 వరకు ప్రత్యేక నియంత్రణలు

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి కుమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా:** శాంతి భద్రతలను కాపా డుతూ, ప్రజల సౌక ర్యాన్ని వృద్ధి పరచడానికి జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ బుధవారం ప్రకటించారు, ఏప్రిల్ 1 నుండి 30 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్, 1861 అమల్లో ఉంటుందని.

**జిల్లా ఎస్పీ తెలిపినట్లు:**

ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధం. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో ఉపయోగించే ఆయుధాలు కలిగి ఉండకూడదు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే?సౌకర్యం కలిగించే ప్రజా సమావేశాలు నిషేధం. ఎవరైనా ఈ నియమాలను ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్, 1861 ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఎలాంటి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలన్నా, ముందుగానే అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు.

హెచ్చరిక: అనుమతి లేని ర్యాలీలు, బహిరంగ సమావేశాలపై కఠిన చర్యలు తప్పవు.

## ఆసిఫాబాద్: అంబేద్కర్ సెంటర్ లుంబిని దీక్ష భూమి కొత్త ఎన్నికలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ కమిటీ మరియు లుంబిని దీక్ష భూమి అభివృద్ధి సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికలకు షెడ్యూల్‌ను సెంటర్ స్టీరింగ్ కమిటీ బుధవారం విడుదల చేసింది. పాత కార్యవర్గం పదవీకాలం ముగిసినందున, సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కమిటీ పేర్కొంది.

**ఎన్నికల షెడ్యూల్:**

నామినేషన్లు: ఏప్రిల్ 03, 04 (సాయంత్రం 5 గంటల వరకు)

నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 05

గుర్తుల కేటాయింపు: ఏప్రిల్ 06 (సాయంత్రం 5)

ఎన్నికల ప్రచారం: ఏప్రిల్ 07--10

పోలింగ్ & ఫలితాలు: ఏప్రిల్ 11 (ఉదయం 10--సాయంత్రం 4), ఫలితాలు సాయంత్రం 5

వేదిక: ఆసిఫాబాద్‌లోని లుంబిని దీక్ష భూమి. 65 గ్రామాల బౌద్ధ బంధువులు, గ్రామ అధ్యక్షులు, పెద్దల సహకారంతో ఎన్నికలు విజయవంతం చేయాలని కమిటీ కోరింది. ప్రతినిధులు: దుర్గం యశ్వంత్ రావు (అధ్యక్షుడు), జాడి మధుకర్ (ఉపాధ్యక్షుడు), దోంగ్రి ప్రవీణ్ కుమార్ (ప్రధాన కార్యదర్శి), జాడి రవిదాస్ (కార్యదర్శి), చునర్కర్ శ్రీకాంత్ (అధికార ప్రతినిధి) తదితరులు.

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి )** గిరిజన సంక్షేమ, షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలుతన నియోజకవర్గం లోని ధర్మపురిలో బుధవారం జరిగిన సందర్భంగా నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంత్రి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు శాలువాతో సన్మానించి కేక్ తినిపించారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలింపు ట్రాక్టర్లు పట్టివేత



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ కె. హరిత కఠిన చర్యలు చేపట్టారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు మెరుపు దాడులు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. కాగజ్‌నగర్ పరిధిలో పెద్ద వాగు నుంచి రాంపూర్ గ్రామానికి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకోగా, ఆసిఫాబాద్‌లో ఏఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో మరో నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## భక్తుల ఆత్మీయతతో "ఆంజనేయ స్వామి" ఆశీర్వాదం పొందిన దీక్షలు



**కెరమెరి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా, కుంరం భీమ్ కెరమెరి మండలంలోనిసుర్దాపూర్ గ్రామంలో కొండగట్టు హనుమాన్ ఆధ్యాత్మిక దీక్షలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తుల కోరికలకు అనుగుణంగా "ఆంజనేయ స్వామి" యొక్క అనుగ్రహం పొందేందుకు చేపట్టిన ఈ దీక్షలు, చిన్న జయంతి నుండి పెద్ద జయంతి వరకు సాగి భక్తుల మనసులను ఆనందంతో నింపాయి. భక్తులు దీక్షల ద్వారా దైవభక్తి పెంపొందిస్తూ, చెడు ఆలోచనలు దూరంగా ఉంచే శక్తిని పొందారు. క్షయ వస్త్రాలను ధరించడం ద్వారా హిందూ సంప్రదాయాన్ని అవగాహన చేసుకోవడం, హనుమాన్ మాల ధారణ ద్వారా మనసు ప్రశాంతం పొందడం వంటి అనుభవాలను వారు పొందారు. దీక్షల ముగింపు తరువాత, భక్తులు కొండగట్టు స్వామికి దర్శనానికి వెళ్లి ఆధ్యాత్మిక అనుభూతిని పూర్తి చేశారు.

# బాబూ జగ్జీవన్ రామ్, డా. బి. ఆర్. అంబేడ్కర్ జయంతి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధి కారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్, డా. బి. ఆర్. అంబేడ్కర్ జయంతి వే డుకల నిర్వహణ, ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో స న్నాహక సమావేశం నిర్వహించి ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 న డా.బాబూ జగ్జీవన్ రామ్ 11 9వ జయంతి, 14 న డా. బి. ఆర్. అంబేడ్కర్ 135వ జ యంతి వేడుకలను జిల్లా వ్యా ప్తంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ మహనీయుల ఆశయాలను స్మరించు కుంటూ, వారి సేవలను భావితరాలకు చాటిచెప్పేలా కార్యక్రమాలను రూపొందించా లన్నారు. మహ నీయుల జీవిత చరిత్రను ప్రతి బింబించేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, కలర్ పెయింటింగ్ వంటి పనులను మున్సిపల్ శాఖ తక్షణమే పూర్తిచేయాలని ఆ దేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల విద్యార్థులతో పాటు వార్డెన్లుత పునిసరిగా వేడుకల్లో పాల్గొ నేలా చూడాలన్నారు. విద్యార్థులలో మహనీయుల సిద్ధాం తాలపట్ల అవగాహన కల్పించేందు కు వ్యాసరచన పోటీలు నిర్వహించి, టాప్-3 విజేతల కు భారత రాజ్యాంగం, మహ నీయుల తత్వశాస్త్రం గురించిన పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరుగు తుందన్నారు. వేడుకల సంద ర్భంగా నిర్వహించే ర్యాలీలు, మైక్ సెట్ల వినియోగం విష యంలో ముందుస్తుగా సంబం ధిత అనుమతులు తీసుకోవాలని సూచించారు. ర్యాలీ మార్గాలు, సమయాలను పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ జయంతి వేడుకలను అంద రూ కలిసికట్టుగా విజయవం తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మా ట్లాడుతూ, మున్సిపల్ ద్వారా జయంతి వేడుకల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తా మని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో జయంతి వే డుకలు విజయవంతం చేయా లని, మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్, త్రాగునీరు, విద్యు త్ దీపాలంకరణ, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగు తుందనీ వివరించారు. అనంతరం కుల సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌ల చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఇతర అధి కారులు, వివిధ సంఘాల ప్రతి నిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలి



**సమయ పాలన పాటించి ఉదయం 9 గంటల వరకు గ్రూప్ ఫోటో అప్లోడ్ చేసి విధులకు హాజరై**

**ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉండి నిరంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఏప్రిల్: 01, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి:ప్రజా జ్యోతి :-- ---**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె హరిత హాజరు పట్టిక రికార్డులను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల వరకు విధులకు హాజరై గ్రూప్ ఫోటో అప్లోడ్ చేయాలని సూచించారు.అనంతరం కొమురం భీం జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. పేషెంట్ల కు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అవసరమైన మందుల నిల్వతో అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో స్నేహ భావంతో ఉండి మెరుగైన వైద్యం అందించా లని అన్నారు.తహసిల్దార్ కార్యాలయాన్ని సదర్శించి అమలు అవుతున్న ధరణి సమస్యలు వివరాలు తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేసారు. హాజరు పట్టిక పరిశీలించి సమయ పాలనతో పాటు కార్యాలయానికి వచ్చే అర్జిదారులకు సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి సత్యనారాయణ, తహసిల్దార్ రహీముద్దిన్,సంబంధిత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన్కపూర్‌లో సేవా స్ఫూర్తి భక్తులకు అన్నదానం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కపూర్ 1వ వార్డులో ఆంజనేయ స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఆంజనేయ స్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదంగా అన్నదానం అందించి సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం ద్వారా భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని నిర్వాహకులు తెలిపారు.కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ మాట్లాడుతూ, భక్తులకు సేవ చేయడం తనకు ఆనందాన్ని ఇస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు, భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## అకాల వర్షం నేలమట్టమైన మొక్కజొన్న, జొన్న పంటలు

**కన్నీరు మున్నీరవుతున్న అన్నదాతలు**



**నేరడిగొండ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** మండలంలో బుధవారం కుప్టి, కుమారి, గాజిలి, గాంధారి, ముల్కల పాడు, రాయపూర్ శివారులో ఒక్కసారిగా కురిసిన అకాల వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన భారీ వర్షానికి చేతికొచ్చిన మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవు తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అధిక వర్షాల వల్ల ఆశించిన స్థాయిలో దిగుబడి రాక రైతులు ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈ రబీ (యాసంగి) పంటపైనే కోటి ఆశలు పెట్టుకుని పెట్టుబడులు పెట్టారు. పంట కోతకు వచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి గురికావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.ప్రభుత్వానికి రైతుల విన్నపం నేలకొరిగిన పంట పొలాలను చూసి రైతులు గుండెలు బాదుకుంటున్నారు. అప్పులు తెచ్చి సాగు చేసిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి, దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నష్టపరిహారం: పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. చేతికి అందివచ్చిన గ్రాసం నోటిదాకా రాకుండా పోవడంతో మండల రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. ప్రభుత్వం చొరవ చూపి తమను ఈ కష్టాల నుండి గట్టెక్కించాలని వారు వేడుకుంటున్నారు.

# దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలు









**అదిలాబాదులో వైకల్యం మూ ల్యాంకన కేంద్రం**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం మరో కీలక ముం దడుగు వేసింది. జిల్లా లోని దివ్యాంగులు తమ వైకల్యాన్ని ని ర్ధారించుకునేందుకు (సదరమ్ /యుడిఐడి) సౌకర్యం కల్పిస్తూ, రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వైకల్యం మూల్యాం కన కేం ద్రం'ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మా ట్లాడుతూ, ఇప్పటివరకు వైకల్య నిర్ధారణ పత్రాల కోసంది వ్యాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని తెలి పారు. ఇప్పుడు రిమ్స్ ఆసు పత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సులభంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో నిపుణులైన వైద్య బృందం సేవలు అందిం చడమే కాకుండా, అవసరమై న ఆధునిక పరికరాలను కూ డా ఏర్పాటు చేసినట్లు తెలి పారు. అభ్యర్థుల సౌకర్యార్థం తాగునీరు, వేచి ఉండే గదులు వంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు. జిల్లాలోని ది వ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని యుడి ఐడి కార్డులు పొందడం ద్వా రా ప్రభుత్వ పథకాల లబ్ధిని సులభంగా పొందాలని కలెక్టర్ సూచించారు. కేంద్రానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పరీక్షలు నిర్వహించి సర్టిఫికేట్లు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్, జిల్లా మహి ళా సంక్షేమ అధికారి మిల్కా, డి ఆర్ డి ఎ పీడీ రవీందర్ రాథోడ్, సెర్ప్ హైదరాబాద్ ప్ర తినిధి, మెడికల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. దీపక్ పుష్యర్, వికలాంగుల యూని యన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ టి డబ్ల్యూ యు ఆర్ జె సి, పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి





**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మార్మాట్**

**ఇచ్చోడ, ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** పి ఎం శ్రీ టి డబ్ల్యూ యు ఆర్ జె సి పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని, అర్థమయ్యే రీతిలో భోదించా లని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ ఉపా ధ్యాయులను ఆదేశించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని, ఇచ్చోడ మండ లంలోని పీఎం శ్రీ టీ డబ్ల్యూ యు ఆర్ జె సి (బాలురు ) పా ఠశాల ను ప్రాజెక్ట్ అధికారి సం దర్శించారు. విద్యార్థులకు అం దిస్తున్న విద్య, వైద్యం, భోజ నం పై అధికారులను వివరా లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇష్టా గోష్టితో మాట్లాడుతూ ఏమైనా సమ స్యలు ఉన్నాయా. సమయానికి భోజనాన్ని అందిస్తున్నా రా.... మెనూ ప్రకారంగా అం దిస్తున్నారా... భోజనాలు రు చికరంగా ఉన్నాయా... అని తెలుసుకొని క్లాస్ రూమ్ లో వి ద్యార్థులతో ముచ్చటించి వారి కి పాటాలను బోధించారు. వి ద్యార్థులకు వండిన ఆహారా న్ని రుచిని ఆస్వాదించారు. అ లాగే కంప్యూటర్ ల్యాబ్ ను ప రిశీలించారు. ఐటీడీఏ పల్స్ యాప్ పనితరుపై ఆరా తీశా రు. పల్స్ యాప్ పై ఏమైనా స మస్య ఉంటే తమ దృష్టిలోకి తీసుకురావాలనిపేర్కొన్నారు. ఈ సందర్బంగా పిఓ మాట్లా డుతూ, విద్యార్థులకు నాణ్య మైన విద్యతో పాటు ప్రతి రో జూ మెనూ ప్రకారం పోషక వి లువలు గల ఆహారాన్ని అం దించాలన్నారు వార్డెన్, ప్రిన్సి పల్ కు, కామటీ, వంట పని వారు, శానిటరీ, మల్టీపర్పస్ వర్కర్లు కు సూచించారు. సబ్జె క్టుల వారీగా విద్యార్థులకు అ ర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మ లేరియా వంటి వ్యాధులు ప్ర బలకుండా, వసతి గృహ పరి సరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూ చించారు. ప్రతిరోజు వంటగ ది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. అనంతరం తర గతి గదిలో విద్యార్థులకు పా ఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలు సుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## గ్రామ వాసుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం సర్పంచ్ భీమ్ రావు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి** కనర్ గాం గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట్నాక్ భీమ్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో సమగ్ర పారిశుధ్య కార్యకలాపాలు చేపట్టింది.గ్రామంలోని డ్రెయినేజీ నిండిన ప్రాంతాల్లో పూడిక మట్టిని తొలగించడం, కాలనీలలోని మురికి కాలువల్లో చెత్తను శుభ్రం చేయడం వంటి పనులు పూర్తయాయి. సర్పంచ్ భీమ్ రావు ఈ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షించారు.సర్పంచ్ భీమ్ రావు చెప్పారు, "ఈ పారిశుధ్య చర్యల ముఖ్య లక్ష్యం గ్రామ వాసుల కోసం పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడం. పంచాయతీ ప్రజల ఆరోగ్యం మరియు స్వచ్ఛతపై పూర్తి దృష్టి పెట్టి కృషి చేస్తుంది." పంచాయతీ ద్వారా గ్రామంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రజల ఆరోగ్య రక్షణకు తోడ్పడడం ప్రధాన ఉద్దేశ్యం.

## కేళి కె గ్రామంలో తాగునీటి పై సమీక్ష



**కెరమెరి, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని కేళి కె గ్రామపంచాయతీలో ప్రజలకు తాగునీటి సౌకర్యం సరైనవిగా ఉందో లేదో డిస్టిక్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలించారు. గ్రామంలోని హ్యాండ్ పంపులు సక్రమంగా పనిచేస్తున్నాయా అని జాగ్రత్తగా తనిఖీ చేసిన అధికారులు, తనిఖీ ఫలితాలను సర్పంచ్ నాగనాథ్ గారికి వివరిచడం జరిగినది వేసవికాలం సమీపంలో ప్రజలకు తాగునీటి కొరత రాకుండా చూసి, నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని నిర్ధారించాలనే సూచన కూడా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగనాథ్, గ్రామ పెద్దలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాసమళ్ళ అశోక్




**ఖానాపూర్ ఏప్రిల్1( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మాట్టేరి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బాడీ సమావేశం ఏర్పాటు చేసి జాయింట్ సెక్రెటరీ గా భాశెట్టి శివ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా రాసామళ్ళ అశోక్, నరేంద్రనాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల అధికారి కోమోజి వేణుగోపాల్ తెలిపారు

# వడ్యాల్ గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** మండలంలోని వడ్యాల్ గ్రామంలో 20 లక్షల ఎన్ఆర్ఈ ఈజీయస్ నిధులతో సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ పసుపుల నరేష్ బుధవారం రోజున ప్రారంభించారు. త్వరలో ఈ పనులను పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కోంద్ర నరేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కప్పగంటి మోహన్, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, రవి, విడిసి క్యాషియర్ సల్ల రాజేంద్రప్రసాద్, గ్రామ వీడిసి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 19 మంది కి డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష

13 మందికి మూడు రోజులు, 6 గురికి రెండు రోజులు పాటు జైలు శిక్ష విధించిన ప్రిన్సిపల్ జే ఎ ఫ్సిఎం న్యాయమూర్తి భుక్య హుస్సేన్

డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమా దాలలో ప్రాణనష్టం సంభవి స్తుంది – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

"అరైవ్ అలైవ్" భాగంగా పట్టు బడ్డ డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తు లు

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని, కు టుంబ పెద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడంవల్ల ప్రాణాలు కోల్పో యి కుటుంబంలో ఆర్థిక అస మానతలు ఏర్పడతాయని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.బుదవారం ఆదిలా బాద్ పట్టణంలోని స్థానిక ప్రి న్సిపల్ జె ఎఫ్ సి ఎం న్యాయ మూర్తి భుక్య హుస్సేన్ 19 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి న వారికి జైలు శిక్ష విధిస్తూ తీ ర్పును వెల్లడించారు. అందు లో 17 మంది ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన వారు కాగా, ఇద్దరు వన్ టౌన్ పోలీస్ స్టేష న్ కు చెందిన వ్యక్తులు. 13 మందికి మూడు రోజులపాటు మరియు ఆరుగురికి రెండు రో జులపాటు జైలు శిక్ష విధించా రు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవ ద్దని ప్రజలకు సూచించారు. ప్ర మాదాలకు కారణమవుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించ నున్నట్లు తెలిపారు.

# జనసేనలోకి వంగా గీత

కాకినాడ

రాష్ట్ర రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఈ నియోజకవర్గ నుంచి పోటీ చేసిన తర్వాత దీని ప్రాధాన్యం పెరిగింది. గత కొంతకాలంగా ఇక్కడ కూటమి దూకుడుగా ఉంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అభివృద్ధి సైతం పరుగులు పెడుతోంది. ఇంకోవైపు టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారు. కూటమిపై రకరకాల అభిప్రాయాలు ఉన్న ఇక్కడ మాత్రం బలంగానే ఉంది. ఈ తరుణంలో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు తగ్గాయి. ఆ పార్టీ క్యాడర్లో నిరుత్సాహం అలుముకుంది. పవన్ పై వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వంగా గీత ఇప్పుడు పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆ నియోజకవర్గంలో వైసిపి గెలిచే ఛాన్స్ లేదని తెలిసి ఆమె పూర్తిగా సైడ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి సైతం తాను అక్కడ పని చేయలేనని క్లియర్ కట్ గా చెప్పినట్లు సమాచారం.మొన్నటి ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను తీసుకొచ్చి పిఠాపురంలో పోటీ చేయించారు. మహిళ

# ఐటీడీఏ ఉద్యాన నర్సరీని సుందరంగా (పార్కులా) తీర్చి దిద్దాలి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్



**ఉట్నూర్, ఏప్రిల్ 1, (ప్రజా జ్యోతి)**ఐటిడిఏ ఉ ట్నూరు ఉద్యాన నర్సరీని అత్యంత సుందరం గా తీర్చిదిద్దాలని ఐటీడీఏ ఉ ట్నూరు ప్రాజెక్టు అధికారి యు వరాజు మర్మాట్ ఐఏఎస్ అధి కారులకు సూచించారు. బుధవారం ఆదిలాబాద్ అసిస్టెం ట్ కలెక్టర్ శ్రీమతి సలోని చాబ్రా ఐఏఎస్ తో కలిసి ఉట్నూర్ మండల కేంద్రంలోని ఉద్యాన మరియు శిక్షణ కేంద్రం (హెచ్ ఎన్టిసి) ని సందర్శించారు. ఈ సందర్భంగా 50 ఎకరాల ఉ ద్యాన నర్సరీని సుందరంగా, పార్కు లాగా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాల ని, సందర్శకులు వచ్చి సేద దీ రేలాగా ఏర్పాట్లు చేయాలని, విశ్రాంతి భవనాన్ని తిరిగి మర మ్మతులు చేపట్టి వినియోగం లోకి తీసుకురావాలని ఐటిడి ఏ ఉద్యాన అధికారి సందీప్ కుమార్ ను ఆదేశించారు.రాక్ గార్డెన్, బటర్ఫ్లై గార్డెన్, లా న్, వంటి వి ఏర్పాటు చేయా లనీ, పిల్లలకోసం ప్రత్యేక ఏ ర్పాట్లు చేయాలనీ సందీప్ కుమార్ ని ఆదేశించారు.

# జీ షాన్ ఫంక్షన్ హాల్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలో జరిగిన పరస్పర దాడుల

ఘటనలో కేసు నమోదు చేసి ఒక్కరిని రిమాండ్ కు తరలించిన సిర్పూర్(టి) ఎస్.ఐ, డి.సాగర్

**ఏప్రిల్,1:సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి : ప్రజా జ్యోతి :---** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రం లోని జీషాన్ గార్డెన్లో మంగళ వారం (మార్చి 31) రోజున జరిగిన గొడవలో పరస్పరం దాడులు చోటుచేసుకున్న ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి ఒకరిని రిమాండ్కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, బాంబురే సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వివాహ వేడుక సందర్భంగా మద్యం మత్తులో గొడవకు దిగిన ఇద్దరు వ్యక్తులు పరస్పరం దాడులు చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసులో నిందితుడు కామ్రే విష్ణువర్ధన్ను బుధవారం సిర్పూర్ (టి) సబ్ఇన్స్పెక్టర్ డి. సాగర్ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే , నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



**ఖానాపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి )** ఖానా పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గం లోని వివిధ మండలా ల్లో పర్యటనలు ఏప్రిల్ 2 గురువారం ఉద యం 10 గంటలకు ఉ ట్నూరు గ్రామ పంచాయతీలో జరుగు గ్రామ సభకు హాజరవుతారని ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఉట్నూరు మండల కేంద్రం లో హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ లో పాల్గొంటారు. ఉదయం 11 గంటల 30 నిమిషాలకు జన్నారం మండలం పైడిపల్లి హనుమాన్ ఆలయంలో జయంతి సందర్భంగా జరుగు హోమం కార్యక్రమానికి హాజరై అనంతరం మధ్యాహ్నం 1 గంటకు కడెం మండలం పాండవాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికిచేరుకొని అందుబాటు లో ఉంటారని పి ఆర్ ఓ ప్రకటనలో తెలిపారు

# స్కూళ్ల పక్కనే మద్యం విక్రయాలు... గ్రామ సభలో కఠిన చర్యలకు డిమాండ్

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 1** వాంకిడి మండలం గ్రామంలో బంబర నియంత్రణ లేకుండా జరుగుతున్న మద్యం విక్రయాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా స్కూళ్ల పక్కనే యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతుండడం అత్యంత దురదృష్టకరం. చిన్నారుల భవిష్యత్తు ను ప్రమాదంలోకి నెట్టే ఈ పరిస్థితిని ఇకపై సహించబోమని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రేపు జరగనున్న గ్రామ సభలో ఈ అంశాన్ని అత్యవసరంగా చర్చకు తీసుకుని, గ్రామంలో మద్యపాన నిషేధంపై కఠినమైన తీర్మానం చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సమస్యను పట్టించుకోకపోవడం పట్ల గ్రామ పాలక వర్గంపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పాలక వర్గ సభ్యులు ఇకనైనా స్పందించి, స్కూళ్ల సమీపంలో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం కోసం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.గ్రామ భవిష్యత్తు, పిల్లల భద్రత దృష్ట్యా ఈ సమస్యపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# కామగిరిలో వైభవంగా 'ఇంది రమ్మ' గృహ ప్రవేశం

ముఖ్య అతిథిగా హాజరై ఇళ్ల ను ప్రారంభించిన కలెక్టర్ రా జర్షి షా





**ఇచ్చోడ, ఏప్రిల్ 1,( ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం లోని కామ గిరి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కారదర పు పల్లవి, విశాల్ నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం వైభవంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ము ఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చే సి ఇళ్లను లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ల బ్ధిదారుల కుటుంబ సభ్యుల కు శుభాకాంక్షలు తెలియజేశా రు.ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాలను అర్హులైన ప్ర తి ఒక్కరూ సద్వినియోగం చే సుకోవాలని కలెక్టర్ సూచించా రు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృ హ పథకాలు వారి జీవనోపా ధిని మెరుగుపరచడంలో కీల క పాత్ర పోషిస్తున్నాయని పే ర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో రవీందర్, ఎంఆర్ఐ ఇమ్రాన్ ఖాన్, ఏ ఈ హర్ష, జీ పీఓ కరుణాకర్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు. స్థానిక సర్పం చ్ సుప్రియ కలెక్టర్ కి సాదర స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది, గ్రామ ప్రజ లు, లబ్ధిదారుల కుటుంబ స భ్యులు పాల్గొన్నారు.